# కోత పాట

కోత కొయ్యండమ్మలాలా సేలు
కోరుకున్నా మమ్మలాలా
ఆరు మూడు కాలమైన
అసలుకి మరి కొసరు లేదు
కోత కొయ్యండమ్మలాలా సేలు
కోరుకున్నా మమ్మలాలా !!

సోడిసేలు యెన్నులేసి
సోలెడు గింజలకైతే
పాలికాపు బత్తేలకు
సాలొచ్చును కొయ్యండీ
కోత కొయ్యండమ్మలాలా సేలు
కోరుకున్నా మమ్మలాలా!!

దసరా భోగాలంటె
ఆసరా తీరుస్తాయి
పసరాలకి కసవుంటె
భాగ్యాలే పండాయి
కోత కొయ్యండమ్మలాలా సేలు
కోరుకున్నా మమ్మలాలా!!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సాలొచ్చిన మారాజు
సెయిముల గాయిస్తాడు
కాసుసేత పడితేను
గగనమందేము సేను
కోత కొయ్యండమ్మలాలా సేలు
కోరుకున్నా మమ్మలాలా!!

**Keywords: kOtalu - nATlu, kOtala pATalu, vyavasAya pATalu, jAnapada sAhityam, jAnapada pATalu**



PDF created with pdfFactory trial version www.pdffactory.com